# ప్రజాశక్తి

శుక్రవారం 16 ఆగస్టు 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా


# జనవరి నుండి జన్మభూమి 2.0

## అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవంలో సిఎం చంద్రబాబు

గుడివాడలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు; చిత్రంలో నారా భువనేశ్వరి, ఎంపి బాలశౌరి, ఎంఎల్ఎ రాము, రావి

**ప్రజాశక్తి - గుడివాడ :** వచ్చే జనవరిలో జన్మభూమి 2.0 ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తద్వారా మళ్లీ గ్రామాల అభివద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేసి మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు... తన సతీమణి నారా భువనేశ్వరితో కలిసి గురువారం కృష్ణాజిల్లా గుడివాడలోని తుమ్మల సీతారామపురం మున్సిపల్ పార్క్‌లో అన్న క్యాంటీన్ పున:ప్రారంభించారు. పేదలకు ఆహార పదార్థాలు వడ్డించారు. వివిధ వర్గాలకు చెందిన లబ్ధిదారులతో కలిసి సిఎం దంపతులు భోజనం చేశారు. క్యాంటీన్లో భోజనం చేస్తున్న వివిధ వత్తిదారులు, చిరు వ్యాపారులను వారి కుటుంబాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాము అనే వ్యక్తి అన్న క్యాంటీన్ వల్ల ఎలా ప్రయోజనం పొందామో సిఎంకు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రజా వేదిక నుండి సిఎం చంద్రబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ జన్మస్థలం, తొలిసారిగా ఎంఎల్ఎగా ఎన్నికైన గుడివాడ నియోజకవర్గానికి తమ పార్టీ రుణపడి ఉంటుందన్నారు. డొక్కా సీతమ్మ అన్నదానంలో మేటి మహిళగా చరిత్రలో నిలిచారన్నారు. ఎన్‌టిఆర్ తిరుపతిలో అన్నదాన ట్రస్టు పెట్టారని, లక్ష మందికి అన్నం పెట్టిన ఆ మహనీయుని స్ఫూర్తితో 2018లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం పూటకు రూ.5 చొప్పున మూడు పూట్లా రూ.15లకే కడుపునిండా అన్నం పెడుతోందన్నారు. హరే కష్ణ ఛారిటబుల్ ఫౌండేషన్ ట్రస్టు అక్షయపాత్ర వారు 11 ప్రాంతాల్లో ఆధునిక కిచెన్లు ఏర్పాటు చేశారని, పరిశుభ్రంగా ఆహారం తయారు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, గుడివాడ, అవనిగడ్డ, పెడన, పామర్రు, పెనమలూరు, గన్నవరం శాసనసభ్యులు వెనిగండ్ల రాము, మండలి బుద్ధ ప్రసాద్, కాగిత కష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు తదితరులంతా కలిసి అన్న క్యాంటీన్లకు రూ.50 లక్షలు విరాళంగా అందజేస్తామని చెప్పారని సిఎం ప్రకటించారు. దండమూడి చౌదరి రూ.5 లక్షల 7 వేల 779 విరాళంగా అందజేసి ప్రతి ఏడాది ఇదే మొత్తం విరాళంగా అందిస్తామని హామీ ఇచ్చారు. అన్న క్యాంటీన్లకు విరాళాలు అందజేసేవారు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టేట్ బ్యాంక్ అకౌంట్ నెంబరు 37818165097, ఐఎఫ్ఎస్‌సి కోడ్ SBIN 0020541, అన్న క్యాంటీన్ వెబ్సైట్ annacanteen.ap.gov.in విరాళాలు పంపవచ్చని తెలిపారు. ఈసందర్భంగా కోటి రూపాయలు విరాళాలు అందజేసిన శ్రీనివాసరాజును సిఎం దంపతులు శాలువ, మెమెంటోలతో సత్కరించారు. తొలుత ముఖ్యమంత్రి వివిధ వత్తులు చిరు వ్యాపారాలు చేసుకుంటున్న పేదలతో మాట్లాడి అన్న క్యాంటీన్లతో ఉపయోగం ఏమిటని ప్రశ్నించారు. గతంలో వీటి వల్ల పొందిన ప్రయోజనాలను వారు సిఎంకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలన, పట్టణాభివద్ధి ప్రిన్సిపల్ సెక్రటరీ అనిల్ కుమార్ సింఘాల్, డైరెక్టర్ హరి నారాయణన్, సిఎంఒ కార్యదర్శి ప్రద్యుమ్న, హరే రామ హరే కష్ణ ట్రస్ట్ సీఈవో కౌంతేయ దాస, పురపాలక శాఖ రీజనల్ డైరెక్టర్ సిహెచ్.నాగ నరసింహారావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్‌పి ఆర్ గంగాధర్ రావు, గుడివాడ ఆర్డీవో పద్మావతి, మున్సిపల్ కమిషనర్ బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, చిత్రంలో కలెక్టర్ బాలాజీ, ఎస్‌పి గంగాధరరావు

# ప్రజల సంక్షేమానికి విప్లవాత్మక పథకాలు

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర

**ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా)**

కుల, మత, ప్రాంతాలు, పార్టీలకతీతంగా, అర్హతే ప్రామాణికంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మకమైన పథకాలు అమలు చేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మిచలీపట్నంలోని పోలీసు కవాతు మైదానంలో జిల్లా యంత్రాంగం ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు (మిగతా 2లో)

మాట్లాడుతున్న కలెక్టర్ జి.సృజన

వార్త 8లో

# బంగారు భవిష్యత్తును నిర్మిద్దాం

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ డాక్టర్ జి.సృజన

# రెవెన్యూ జమానా... అవినీతి ఖజానా...

## గన్నవరం తహశీల్దారు కార్యాలయ సిబ్బంది చేతివాటం

**ప్రజాశక్తి- గన్నవరం :** అవినీతికి కేరాఫ్‌గా గన్నవరం రెవెన్యూ కార్యాలయం ఉందనే మాట ప్రతి ఒక్కరి నోటా వినిపిస్తోంది. ఏ పని కావాలన్నా సొమ్ము కొట్టనిదే అవడం లేదనే విమర్శ ఉంది. అడంగల్ కరెక్షన్, భూ రికార్డుల్లో తప్పుల సవరణలకు సొమ్ము కొట్టాల్సిందే. గత ఐదేళ్లలో ఇక్కడ పని చేసిన కొందరు తహశీల్దార్లు చేతికి ఎముక లేకుండా ఆర్థిక దోపిడీకి పాల్పడ్డారనే ఆరోపణలున్నాయి. లెక్కకు మించి అవినీతి సొమ్ము వెనకేసుకున్నారనే విమర్శలు లేకపోలేదు. దీనిలో కీలక పాత్ర ఓ రెవెన్యూ అధికారితోపాటు మరో ఇద్దరు సహకారం ఉందని ఆరోపణలు ఉన్నాయి. ఎన్నికల విధులు నిర్వహించాల్సిన ఓ మహిళా అధికారి భూ రికార్డులు మార్చే పని చేపట్టి ఆ రెవెన్యూ అధికారితో కలిసి అందినంత దోచుకుంటున్నారనే విమర్శ ఉంది. సూరంపల్లిలో పాస్ బుక్ కోసం తన నుండి రెవెన్యూ అధికారి రూ.5 లక్షలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్‌కు ఓ రైతు ఫిర్యాదు చేశాడు. అయినా ఆ అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోకుండా ఓ జిల్లా స్థాయి అధికారి అడ్డుపడి చక్రం తిప్పినట్లు తెలిసింది. దీంతో సంబంధిత అధికారి ఆడింది ఆట, పాడింది పాట అన్నట్లుగా తయారైందని అంటున్నారు. దొరికిన చోటల్లా.. ప్రతి పనికి సొమ్ములు పోగేసుకోవడం అలవాటుగా పెట్టుకున్నాడని రెవెన్యూ సిబ్బందిలోనే చర్చ సాగుతోంది. ఎన్నికల సమయంలో అనేక కంపెనీల నుంచి డబ్బులు వసూలు చేశాడని ప్రచారం జరిగింది. బాపులపాడు డిప్యూటేషన్‌పై గన్నవరం వచ్చి అక్రమ సంపాదనే లక్ష్యంగా పని చేస్తున్నాడని రెవెన్యూ సిబ్బంది బహిరంగంగా చెబుతున్నారు. గతంలో పనిచేసిన కొందరు తహశీల్దారు కూడా ఆయనే పెత్తనం ఇవ్వడంతో మరింతగా అక్రమాలకు తెర తీసినట్లు చెబుతున్నారు. వచ్చిన రెండేళ్లలోనే లక్షల్లో వసూలు చేశాడని రైతులు చెబుతున్నారు. ఆయన వద్ద పట్టాదారు పాస్ పుస్తకాలు పోగుపడి ఉండడమే అందుకు నిదర్శనం అనే వాదన ఉంది. భూ సేకరణ వ్యవహారంలోనూ భారీ ఎత్తున అవినీతి దోపిడీకి పాల్పడ్డారని చెబుతున్నారు. భూ రికార్డులను మార్చేసి వాటి కరెక్షన్ కోసం లక్షలు డిమాండ్ చేసి దండుకున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇందులో మహిళా సిబ్బంది పాత్ర కీలకమని అంటున్నారు. గతంలో ఇక్కడ పని చేసిన రెవెన్యూ సిబ్బందిలో కొంత మంది భూ రికార్డులను మార్చేశారని అంటున్నారు. భూ సేకరణలో ఎన్ఎసిల కోసం వెళ్లిన రైతుల నుండి లక్షల్లో వసూలు చేసిన పరిస్థితి ఉంది. పట్టాదారు పాసు పుస్తకాలకు రూ.10 వేల నుండి రూ.30 వేల వరకు వసూలు చేశారని రైతులు తెలిపారు. భూముల సర్వేకూ సొమ్ము చెల్లించుకోవాల్సి వస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. మంత్రి స్థాయిలో లాబీయింగ్ జరిపి ఓ తహశీల్దార్ ఇక్కడ పోస్టింగ్ వేయించుకున్నారు. ఏం జరిగిందో తెలియదు గానీ మూడు రోజుల్లో ఆయనపై బదిలీ వేటు పడింది.

### కొత్త తహశీల్దారుకు విధులు కత్తిమీద సామే

గన్నవరం తహశీల్దారుగా శివయ్య నియమితులయ్యారు. ఆయనకు ఇక్కడ విధులు నిర్వహించడం కత్తిమీద సామే. ఆయన బాధ్యతలు చేపట్టిన రెండో రోజున కార్యాలయ అధికారులు, విఆర్ఎలు, సిబ్బందితో సమావేశం నిర్వహించి తాను ఎవరిని డబ్బులు అడగనని, పనులు చేయడానికి మీరు కూడా డబ్బులు తీసుకోవద్దని ఆదేశించారని తెలిసింది. అవినీతికి పాల్పడితే ఊరుకోనని హెచ్చరించారని తెలిసింది. మరి భవిష్యత్తులో పరిస్థితి ఎలా ఉంటుందో వేచిచూడాల్సిందే.

ఆర్ట్ కాంటెస్ట్‌లో పాల్గొని చిత్రాలు గీస్తున్న వందలాది మంది చిన్నారులు

# చిట్టి చేతులు... చక్కని బొమ్మలు

- భారతావనికి రంగుల తిలకం దిద్దిన చిన్నారులు
- 'జయహో భారత్' ఆర్ట్ కాంటెస్ట్‌కు విశేష స్పందన

వార్త 4లో

చిన్నారులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న అతిథులు

# వేడుకల్లో ఆకర్షించిన శకటాలు

పతాకావిష్కరణలో డాక్టర్ యు.తారక ప్రసాద్, డాక్టర్ పద్మ తదితరులు

## ఇఎస్ఐ ఆస్పత్రిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్** : గుణదల ఇఎస్ఐ ఆస్పత్రిలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి ఆవరణలో జాతీయ పతాకాన్ని ప్రముఖ వైద్యులు ఉప్పులేటి తారక ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ పద్మ, వివిధ విభాగాలకు చెందిన ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన వారిని స్మరించుకోవాలని తారక ప్రసాద్ అన్నారు.

## ఆజిటెడ్ ఆఫీసర్స్ కాలనీలో వేడుకలు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్** : కనకదుర్గ గజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ అంబేద్కర్ నగర్ అంబేద్కర్ పార్కులో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని జనహిత వేదిక అధ్యక్షులు, ఎన్‌జిఓస్ రాష్ట్ర మాజీ నాయకులు యు.ఎ.నేతాజీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రేమల్లి ప్రమోద్, సురేంద్ర, పి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పతాకాన్ని ఆవిష్కరిస్తున్న యు.ఎ.నేతాజీ

జ్ఞాపికలు బహూకరిస్తున్న సిఎం చంద్రబాబు ; రాజధాని శకటం

**ప్రజాశక్తి - విజయవాడ** : 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో జరిగిన వేడుకల్లో వివిధ శాఖల ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న అలంకత శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాష్ట్ర సమగ్రాభివద్ధి, సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతను ప్రతిబింబించేలా రూపొందిన శకటాలను నగర ప్రజలు తిలకించేందుకు వీలుగా వేడుకల అనంతరం ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానం నుంచి బెంజ్‌సర్కిల్, రామవరప్పాడు రింగ్, విజయా టాకీస్, ఓల్డ్ బస్టాండ్, రాఘవయ్య పార్కు, డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం తదితర ప్రాంతాల మీదుగా శకటాల ప్రదర్శన నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వ్యవసాయ శాఖ (ఇతివత్తం: ప్రకతి వ్యవసాయంతో మెరుగైన, స్థిరమైన భవిష్యత్తు), పశుసంవర్ధక శాఖ (ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం–రైతుసంతోషమే లక్ష్యం), పాఠశాల విద్య (చక్కని చదువులకు చంద్రన్న పాలన), వైద్య ఆరోగ్య శాఖ (ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధిద్దాం.. క్యాన్సర్ రహిత దిశగా పయనిద్దాం..), సెర్ప్ (అన్నాడంటే చేస్తాడంతే.. మహిళా సంక్షేమమే చంద్రన్న ధ్యేయం), మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ (మహిళా శిశు సంక్షేమం, సాధికారత, సంరక్షణ చంద్రన్న ధ్యేయం), పరిశ్రమలు (ఆంధ్రప్రదేశ్‌కు నూతన ఉత్తేజం, నూతన శకం స్థాపన దిశగా..), గహ నిర్మాణం–టిడ్కో (అర్హులైన పేదలందరికీ పక్కా ఇళ్ల నిర్మాణం మన ప్రభుత్వ ఆశయం), సీఆర్‌డీఏ (అమరావతి.. ఇది ప్రజా రాజధాని) శకటాలను ప్రదర్శించారు. తొలి మూడు స్థానాల్లో పాఠశాల విద్యా శాఖ, పశు సంవర్ధక శాఖ, మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ శకటాలు నిలిచాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరిస్తున్న సిఎం చంద్రబాబు

# ప్రజల సంక్షేమానికి విప్లవాత్మక పథకాలు

వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించింది. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్.కె.బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ, పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కష్ణప్రసాద్, ఏపి మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, ఇతర ప్రజాప్రతినిధులతో కలసి మంత్రి జాతీయజెండా ఎగురవేసి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీసు కవాతు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమాభివద్ధి కార్యక్రమాలు మంత్రి వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి మెరుగైన సామాజిక భద్రత కల్పించేందుకు పింఛను మొత్తాన్ని రూ. 3 వేల నుంచి రూ.4 వేల వరకు పెంచామని, కష్ణాజిల్లాలో ప్రస్తుతం మొత్తం పింఛను లబ్ధిదారులు 2,40,939 మందికి ఆగస్టులో రూ.162.49 కోట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం పేద ప్రజలు, భవన నిర్మాణ కార్మికులను దష్టిలో ఉంచుకొని ఉచిత ఇసుక విధానం అమల్లోకి తెచ్చిందని, దీని ప్రకారం కష్ణాజిల్లా పరిధిలో 5 కొత్త ఇసుక రీచ్లు గుర్తించి, 14 లక్షల 55 వేల మెట్రిక్ టన్నుల ఇసుక సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంచామని తెలిపారు. జిల్లాలో అర్హులైన పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లాలో 70 వేల మంది రైతులకు సీసీఆర్‌సీ కార్డులు జారీ చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం కాగా, ఇప్పటిదాకా 53,567 మంది రైతులకు జారీ చేశామని, 5,213 సీసీఆర్‌సీ కార్డులు కలిగిన రైతులకు రూ.21 కోట్ల పంట రుణాలు అందించామని తెలిపారు. సాగరమాల ఫేజ్–2 కింద రూ.421.17 కోట్లతో మచిలీపట్నంలో గిలకలదిండి 'ఫిషింగ్ హార్బర్' అభివద్ధికి 550 ఫిషింగ్ క్రాఫ్ట్ సామర్థ్యంతో నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. గన్నవరం నియోజకవర్గానికి పరిమితమైన ఆయిల్పామ్ తోటలను అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లో కూడా పెంచేందుకు అక్కడి రైతులకు విస్తతంగా అవగాహన సదస్సులు నిర్వహించి ఆయిల్ పామ్ తోటల వలన కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఉపాధిహామీ కింద జిల్లాలో ఈ ఆర్థిక సంవత్సరం 59 లక్షల పనిదినాలు కల్పించాలన్నది లక్ష్యం కాగా ఇప్పటికే లక్ష్యాన్ని 152 శాతం అధిగమించి 154 కోట్ల రూపాయలు కూలీలకు వేతనాల రూపంలో చెల్లించామని, జిల్లాలో 5,530 కుటుంబాలకు 100 రోజుల పనిదినాలు కల్పించి రాష్ట్రంలో 4వ స్థానంలో నిలిచామన్నారు. కష్ణాడెల్టాలో సాగునీటి కాలువలు, డ్రైనేజీల నిర్వహణకు సంబంధించి 2024–25 కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రూ.26.27 కోట్లతో 123 పనులు చేపట్టామన్నారు. సాగునీటి కాల్వలపై షట్టర్ల మరమ్మతులు, కిక్కిస తొలగింపు, పూడికతీత, కాల్వకట్టల పటిష్టతకు రూ.43.33 కోట్లతో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి సమర్పించామన్నారు. జిల్లాలో 2024–25లో 1 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న 96,042 మంది పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్టూడెంట్ కిట్లు అందించామని, ఈ ఏడాది కొత్తగా 2,539 ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, బ్యాగ్‌లు ఉచితంగా అందించినట్లు తెలిపారు. ఈ ఏడాది జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు జిల్లాలో స్టాప్ డయోరియా క్యాంపైన్ నిర్వహిస్తున్నామని, జిల్లాలో 1.21 లక్షల మంది 5 సంవత్సరాలలోపు పిల్లలకు ఓఆర్ఎస్ పాకెట్లు, జింక్ మాత్రలను ఉచితంగా అందిస్తామని తెలిపారు. దెబ్బతిన్న రహదారుల మరమ్మతుల కోసం రూ.16.70 కోట్లతో 19 పనులు పూర్తి కాగా, మరో 31 పనులు చేపట్టనున్నామని, సీఆర్ఎఫ్ వర్క్‌ల కింద రూ.207 కోట్లతో మంజూరైన 11 పనుల్లో 4 పనులు పూర్తికాగా, మరో 4 పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. హై ఇంపాక్ట్ రహదారుల అభివద్ధికి రూ.40.56 కోట్లతో 12 పనులు మంజూరు కాగా, 4 పనులు పూర్తికాగా, మరో 4 పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అక్టోబర్ 2025 నాటికి తొలిదశ 4 బెర్తులను పూర్తి చేసే లక్ష్యంతో మచిలీపట్నం ఓడరేవు నిర్మాణ పనులు గత ఏడాది మేలో ప్రారంభమై శరవేగంతో పనులు సాగుతున్నాయన్నారు. అనంతరం మంత్రి పోలీస్ కవాతు మెచ్చి రూ.50 వేలు వారి సంక్షేమానికి ఆర్థిక సాయం అందించారు. అలాగే చనిపోయిన 8 మంది మత్స్యకారుల కుటుంబీకులకు చంద్రన్నబీమా కింద రూ.40 లక్షల చెక్కును అందించారు. గన్నవరం మండలం కొత్తగూడెం గ్రామ సచివాలయం సంక్షేమ కార్యదర్శి కె.పావని 9 నెలల గర్భవతి అయినా ఆగస్టు పింఛన్లను లబ్ధిదారులకు మూడు గంటల్లో నూరు శాతం పంపిణీ చేసినందుకు, అంతేకాకుండా విజయవాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న లబ్ధిదారునికి పింఛను అందించినందుకు అభినందిస్తూ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ ప్రశంసాపత్రం అందజేశారు. అలాగే మచిలీపట్నం నగరంలో ప్రజలతో పాటు ప్రభుత్వ ఉద్యోగులకు సైతం ఉచితంగా యోగా శిక్షణ ఇస్తున్న యోగా గురువు మద్దాల చింతయ్యను అభినందిస్తూ వారు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ వేడుకల్లో ఇన్చార్జి డిఆర్వో శ్రీదేవి, బందరు ఆర్డీఓ ఎం.వాణి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర శిక్ష శకటానికి ప్రథమ బహుమతి

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శకటాల ప్రదర్శనలో సమగ్ర శిక్ష శకటానికి ప్రథమ బహుమతి లభించింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా)కు ద్వితీయ, జిల్లా వ్యవసాయ శాఖ, మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖలు సంయుక్తంగా తతీయ బహుమతుల్ని పొందాయి. జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ, జిల్లా వ్యవసాయ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా), జిల్లా మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖ, జిల్లా పాఠశాల విద్యాశాఖ – సమగ్ర శిక్ష, మత్స్య, పోలీస్ శాఖలు అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ అభివద్ధి కార్యక్రమాల వివరాలతో శకటాలను ప్రదర్శించారు.

## పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఇస్త్రీ చేసిన సిపిఎం దంపతులు

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం:** కొండపల్లి లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సంధర్భంగా కొండపల్లి లోని సిపిఎం దంపతులు సిపిఎం పార్టీ సభ్యులు కానుకుర్తి కోటేశ్వరరావు, బేబీ సరోజిని దంపతులు విన్నూత్న సేవా కార్యక్రమం నిర్వహించారు. పంద్రాగస్టు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఇస్త్రీ చేసి తమ సేవా గుణం చాటుకున్నారు.

## పిఆర్‌పి బార్ వద్ద మద్యం విక్రయం

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం:** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆగస్టు 15 పురస్కరించుకొని మద్యం వ్యాపారం చేయకూడదని ఆజ్ఞలు ఉన్నప్పటికీ అక్రమ మార్గంలో ఇబ్రహీంపట్నంలోని పలగాని హోటల్ ప్రక్కన ఉన్న పీఆర్ పి బార్ అండ్ రెస్టారెంట్ వద్ధ కొందరు అక్రమ మధ్య వ్యాపారాన్ని సాగించారు.

## వృద్ధులకు తప్పని కష్టాలు

**ప్రజాశక్తి-గంపలగూడెం:** స్థానిక కట్టలేరు రహదారితో సాధారణ ప్రయాణికులు తో పాటు వద్ధులకు చిన్నారులకు కష్టాలు తప్పడం లేదు. మొన్నటివరకు వరద నీరు పారిన ఈ రహదారిపై మరో నాలుగు రోజుల తర్వాత సాఫీగా ప్రయాణం సాగించవచ్చన్న ప్రజల ఆశలపై నీళ్ళు చల్లినట్లయింది. కారణం ప్రతిసారి వరద ఆగిన తదుపరి రోజే మరమత్తులు చేపడుతున్నారు.కానీ ఈ సారియేవారు పట్టించుకున్నట్లు లేదు. అందుకే మరోసారి ప్రయాణికులపై దయచూపి తాతకాలికంగా మట్టిని వేయించమని అధికారులను ప్రయాణికులు కోరుతున్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**ప్రజాశక్తి-మొవ్వ** : మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలోని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శాంతి కాంప్లెక్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు గవర్నమెంట్ పాఠశాలలో చదువుతున్న సుమారు 150 మంది విద్యార్థినీ విద్యార్థులకు 14 వేల రూపాయలు విలువగల నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్ కిట్టులు పంపిణీ చేశారు. మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు తాళ్లూరి మోహన్ కుమార్, చైర్మన్.పిట్టు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి రాష్ట్రపతి అవార్డు గ్రహీత నాట్యాచార్యులు శ్రీ వేదాంతం రాదే.శ్యామ్ మాట్లాడారు. కంచర్ల మంత్రయ్య ,ఈడే శివ నాగేశ్వరావు, శ్రీమతి శ్రీ లక్ష్మి,కంచర్ల హరి,చెరుకు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దుస్తులు పంపిణీ

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి ఏజెఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను గురువారం పంపిణీచే శారు. అలాగే సీనియర్ సిటిజన్స్ ను శాలువాలతో సత్కరించారు. ఎంఈఓ 2 గోపాలరావు, మాజీ సర్పంచ్లు చాపరాల బాలాజీ, పల్లె నరసింహారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ వాణి కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపిడిఒగా సత్యకుమార్

**ప్రజాశక్తి-గన్నవరం** : మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో జెసి చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో అవార్డును గన్నవరం ఎంపీడీవో ఈ సత్యకుమార్ అందుకున్నారు. మొత్తం ఉద్యోగ పర్వంలో 11వసారి ఈ అవార్డు తీసుకున్నారు. గన్నవరం మండలంలో ఎంపీ డీవో గా ఉద్యోగం చేపట్టిన సంవత్సరకాలంలోనే రెండవ అవార్డు తీసుకున్నారు.

## కృష్ణనాయక్‌కు ఉత్తమ సేవా పురస్కారం

**ప్రజాశక్తి-ఉయ్యూరు** : ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీసీపీడీసీఎల్) ఉయ్యూరు డివిజన్ ఎగ్జిగ్యూటివ్ ఇంజీనీరు డి. కృష్ణనాయక్‌కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. జిల్లా ముఖ్యపట్టణం మచిలీపట్నంలో జరిగిన గురువారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలీశర్మ నుంచి ప్రశంసాపత్రం అందుకున్నారు.

## అన్నదానానికి విరాళం

**ప్రజాశక్తి-మోపిదేవి** : కొడాలి వాస్తవ్యులు షేక్ నాగుల్ మీరా గురువారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం నిత్యఅన్నదానం కార్యక్రమానికి 50 వేల రూపాయలు ఆలయ సూపర్నెంట్ బొప్పన సత్యనారాయణకి విరాళం అందజేశారు. ఆయనకు ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు బుద్ధ పవన్ కుమార్ శర్మ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

**ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డ నియోజకవర్గంలో దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతు తీవ్ర ఇబ్బందులు పడుతున్న 50 మంది చిన్నారులకు పారిశ్రామికవేత్త విక్కు ర్తి శ్రీనివాస్ పౌష్టికాహారం కిట్లను అందజేశారు. చైల్డ్ ఫండ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ నేతత్వంలో గురువారం అవనిగడ్డలో జరిగిన కార్యక్రమంలో సిడి 4 వైద్యం పొందుతున్న 50 మంది పేద బాలలకు దాదాపు 50 వేలకు పైగా విలువచేసే పౌష్టికాహారం కిట్లను శ్రీనివాస్ అందజేశారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉండటంతో సిడి 4 చికిత్స పొందే చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని చైల్డ్ ఫండ్ ఇండియా సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్ దష్టికి తీసుకురాగా వారు కోరిన రోగ నిరోధక శక్తిని పెంచే ఆహార కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ఫండ్ ఇండియా ప్రతినిధులు ఎం కోటేశ్వరమ్మ ,రుతమ్మతోపాటు విక్కు ర్తి వీర రాఘవయ్య, ట్రస్ట్ నిర్వాహకులు రాంబాబు, విక్కు ర్తి తులసి రాఘవ నాయుడు, పాల్గొన్నారు.

పోషకాహార కిట్లను అందజేస్తున్న దృశ్యం

అలాగే స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవల నార్త్ అమెరికాలో జరిగిన మూ యా తాయ్ బాక్సింగ్ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించిన కొల్లాటి అశోక్ కుమార్ ను విక్కు ర్తి వీర రాఘవయ్య ఫౌండేషన్ తరపున శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు.

## రామ్మోహనరావుకు ఉత్తమ సేవా అవార్డు

**ప్రజాశక్తి-పెడన** : కష్టపడి పని చేసే వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని ఈవో తిక్కిశెట్టి రామ్మోహనరావు అన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఉత్తమ సేవాధికారిగా అవార్డు పొందారు. ఈ సందర్భంగా ఈవో తిక్కిశెట్టి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ దేవాదాయ శాఖలోని పలు ఆలయాలకు సేవ చేసుకోవడం పూర్వ జన్మ సుకతం అన్నారు. పెడన, మచిలీపట్నం నియోజకవర్గాల్లోని పలు ఆలయాల్లో కార్యనిర్వహణ అధికారిగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. మున్ముందు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

## కోనేరు సెంటర్లో నరసయ్య విగ్రహం ఏర్పాటు చేస్తాం : మంత్రి

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)** : కోట్లాది మంది ప్రాణ త్యాగ ఫలితమే నేటి మన స్వాతంత్ర్య దినోత్సవమని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక నియోజక వర్గ టిడిపి కార్యాలయంలో వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అలాగే కోనేరు సెంటర్లో జాతీయ జెండా ఆవిష్కరించారు. బ్రిటీష్ వారు కొరడాలతో శరీరం చీల్చినా వెనుతిరుగక జెండా ఎగరేసిన తోట నరసయ్య విగ్రహాన్ని కోనేరు సెంటర్లో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

## అన్న క్యాంటీన్‌కు విరాళం

**ప్రజాశక్తి-ఉయ్యూరు** : అన్నక్యాంటిను తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి రూ. 5 లక్షల 7 వేల, 779 చెక్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు గురువారం అందజేశారు. గుడివాడలో అన్న క్యాంటిన్ ప్రారంబించేందుకు వచ్చిన ముఖ్య మంత్రిని ఎ మ్మెల్యే బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో కలసి చెక్కు అందజేశారు.

## వాకర్స్ సేవా కార్యక్రమాలు అభినందనీయం

**ప్రజాశక్తి ఉయ్యూరు** : ఏజీఅంర్ఎస్ఎస్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ సేవాకార్యక్రమాలు అభినందనీయమని సిద్దార్థ్ అకాడమీ కన్వీనర్ టి. శ్రీహరి కొనియాడారు. స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని కళాశాల ఆవరణలో గురువారం అసోసియేషన్ ఏర్పాటుచేసిన కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా అసోసి యేషన్ సభ్యుల సహకారం తో కళాశాల విద్యార్థులకు రూ.35వేలు విలువచేసే వెయ్యి నోట్బుక్స్, 9మందికి రూ.50వేలు ప్రోత్సాహక నగదు బహుమతి, 80మందికి రూ.40వేలు విలువగల యూనిఫామ్ మొత్తంకలిపి రూ.1,25,000 మేర సహాయం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సత్తార్, పూర్ణచంద్రరావు, బాపిరాజు, గౌరవ అధ్యక్షుడు నూకల సాంబశివరావు, మే డిశెట్టి మస్తాన్, వూర కిషోర్, డిగ్రీకళాశాల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ శివనాథ్, జూనియర్ కళాశాల డైరెక్టర్ వినయ్కుమార్, ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మచిలీపట్నంలో...

తాడిగడపలో...

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)** : 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సిపిఎం కార్యాలయం వద్ద ఆ పార్టీ సీనియర్ నాయకులు కొడాలి శర్మ జాతీయ జెండాను ఎగర వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం పోలినాయుడు, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ జయ రావు, ఎన్ఎస్, నారాయణ, వి శ్రీధర్, పి నాగయ్య, కె.అంబా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెనమలూరు** : వైయస్సార్ తాడిగడప కార్మిక నగర్-2లో సిపిఎం ఆధ్వర్యంలో నారీ వెంకటరావు చేతుల జెండా వందనం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పెనమలూరు మండలం కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ అనేకమంది ప్రాణాల త్యాగంతో స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అలాగే కుల,మతాలకి అతీతంగా భారతీయులందరూ ఒకటేనని, సమస్యల మీద ఐక్యమత్యంతో పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రాంబాబు, పి సత్యనారాయణ, మారోజు చిదానందం, సిహెచ్ మోహన్, ముండూరి కుప్ప చారి, సిహెచ్ ప్రసాద్, ముండూరి రోహిత్ కుమార్, భీమవరం పిచ్చయ్య, గంప శ్రీనివాసరావు, దిసరి రవణమ్మ, వాణి, ఈశ్వరి, రమ, ఎస్ కే కరిమున్ని, భువనేశ్వరి, రంగమ్మ పాల్గొన్నారు. **మోపిదేవి** : మోపిదేవిలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మోపిదేవిలో వాడవాడల ఘనంగా జరిగాయి. మోపిదేవి మెయిన్ సెంటర్లో సిఐటియు ఆటో కార్మికుల నేతత్వంలో మండల సిఐటియు కార్యదర్శి చాట్రగడ్డ రాజశేఖర్ జాతీయ జెండా ఎగరేశారు. ఆటో యూనియన్ నాయకులు పరమేశ్వర రావు, సనక సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవిలో...

## చెరువులో పడి బాలిక మృతి

**ప్రజాశక్తి-గన్నవరం** : అత్కూరుకి చెందిన మానస (7) బాలిక స్థానికంగా ఉండే కోనేరు చెరువులో పడి మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. మృతురాలు సెయింట్ ఆంథోనీ పాఠశాలలో ఒకటవ చదువుతూ బుధ వారం పాఠశాల నుండి రాగానే తన తమ్ముడితో కలిసి ఆడుకోవటానికి తన ఇంటి సమీపాన ఉన్న కోనేరు చెరువు గట్టు వద్దకు వెళ్ళింది. కొద్దిసేపు ఆడుకున్నాక, తమ్ముడు కార్తికేయ ఇంటికి వెళ్ళిపోయినా తను మాత్రం అక్కడ ఉన్న ఊయల ఊగి వస్తానని చెప్పి ఆగిపోయింది. చీకటి పడుతున్నా మానస ఇంటికి రాకపోవడంతో, తల్లి అంజలి చెరువు దగ్గరకు వెళ్ళింది. అక్కడ లేకపోవడంతో బంధువులతో ఊరంతా గాలించారు. అయినా ఆచూకీ లేకపోవడంతో అర్ధరాత్రి అత్కూరు పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ ఇచ్చారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు చెరువు చుట్టూ గాలిస్తుండగా, ఈ తెల్లవారుఝామున పాప శవం నీటిలో తేలియాడుతూ కనిపించింది. పాపకి ఫిట్స్ కూడా ఉండటంతో ఆడుకుంటుండగా ప్రమాదశాత్తూ నీటిలో పడిపోయి మునిగిపోవడంతో ఊపిరాడక చనిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. అప్పటికే కేసు నమోదు చేసి ఉండటంతో శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు.

మానస (ఫైల్)

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**ప్రజాశక్తి-కంకిపాడు** : కరెంట్ మోటార్ బాగు చేయడానికి పంట పొలాలకు వెళ్లి కరెంట్ షాక్ గురై ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన పునాదిపాడు గ్రామంలో గురు వారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మానికొండ గ్రామానికి చెందిన మల్లికార్జున స్వామి కరెంటు మోటార్లు బాగు చేస్తూ ఉంటాడు. పునాదిపాడు గ్రామంలో ఓ రైతుకు చెందిన పంట పొలంలో మోటార్ రిపేర్ చేస్తూ ఉండగా అకస్మాత్తుగా విద్యుత్ షాక్కు గురై పంట పొలంలోనే మరణించాడు. పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని పోలీసులు దర్యాప్తు నిర్వహించారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు

మృతిచెందిన మల్లికార్జున స్వామి

## గన్నవరం సిఐగా శివప్రసాద్ బాధ్యతలు

**ప్రజాశక్తి-గన్నవరం** : గన్నవరం సిఐగా డివి. శివప్రసాద్ గురువారం బాధ్యతల స్వీకరించారు. ఏసీబీలో పని చేస్తూ అయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రసాద్ బదిలీపై వేరొక చోటకు వెళ్లారు. నూతన సిఐని ఎస్సై శివప్రసాద్, సిబ్బంది కలిశారు.

## చల్లపల్లి సిఐ బదిలీ

**ప్రజాశక్తి-చల్లపల్లి** : చల్లపల్లి సీఐ సీహెచ్ నాగప్రసాద్ బదిలీ అయ్యారు. ఆయనను గుడివాడ రెండవ పట్టణ సీఐగా నియమిస్తూ పోలీసు శాఖ ఏలూరు రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ బుధవారం బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. చల్లపల్లి సీఐగా నాగప్రసాద్ అనేక క్లిష్ట సమస్యలను పరిష్కారం చేశారు. తన పరిధిలోని ఎస్ఐలకు మార్గదర్శకులుగా విధి నిర్వహణలో నిత్యం చురుకైన పాత్ర పోషించారు.

## అవనిగడ్డ సిఐగా విజయ్‌కుమార్

**ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డ నూతన సిఐగా జి విజయ కుమార్ గురువారం విధుల్లో చేరారు. ఇప్పటివరకు సిఐగా పనిచేస్తున్న త్రినాథ్ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో విజయవాడ ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న విజయ్ కుమార్ అవనిగడ్డకు బదిలీపై వచ్చి గురువారం విధుల్లో చేరారు. ఆయనకు ఎస్సై కే శ్రీనివాసరావు తో పాటు కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో ప్రత్యేక దష్టి సారిస్తానని, అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## అవార్డు అందుకున్న చిట్టూరి, మాగంటి

**ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్:** 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విజయవాడ విద్యుత్ శాఖ సబ్ డివిజన్ సెక్షన్ అసిస్టెంట్ లైన్మెన్‌గా పనిచేస్తున్న చిట్టూరి రమేష్ కు ఆయన చేసిన సేవలకు ప్రభుత్వం గుర్తించి ఉత్తమ అవార్డును ప్రకటించింది. అలాగే విజయవాడ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎఇ మాగంటి గోవిందరాజు జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

## మణికంఠరెడ్డి, సుజాతలకు ప్రశంసా పత్రాలు

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లాలో జగ్గయ్యపేట స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ మణికంఠ రెడ్డి విధుల్లో అత్యంత ప్రతిభ కనబరిచినందుకు ప్రశంస పత్రంను జిల్లా కలెక్టర్ సృజన చేతుల మీదుగా అందుకున్నారు.

## ఉద్యానవన శాఖలో సదాశివరావుకు గుర్తింపు

**ప్రజాశక్తి-గంపలగూడెం:** గత నాలుగేళ్లుగా రైతులకు అందుబాటులో ఉంటూ, సేవలందించిన కొనిజర్ల ఉద్యానవన శాఖ సహాయకులు బి.సదాశివరావు ప్రభుత్వంచే గుర్తింపు పొందారు. ఈ మేరకు గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ పురుష్కారానికి ఎంపికైనారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సజన చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

## గుంటుపల్లిలో మాంసం విక్రయాలు

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో ఉన్న ఒక రెస్టారెంట్ లో మాంసపు ఆహార పదార్థాలు విక్రయాలు జోరుగా సాగాయి. స్వాతంత్ర దినోత్సవం రోజులు అమ్మకాలపై నిషేధం ఉన్న అక్కడ మాత్రం మాంసం ఆహార పదార్ధాలు విక్రయాలు కొనసాగాయి. మండల కేంద్రమైన ఇబ్రహీంపట్నంలో హెూటల్స్ మూతపడిన ఇక్కడ మాత్రం కొనసాగడం విశేషం.

## సరళకుమారికి సేవా పురస్కారం

**ప్రజాశక్తి-మైలవరం:** మైలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సొంగ సరళకుమారి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గురువారం జిల్లా కలెక్టర్ నుండి విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్నారు. సేవలను గుర్తించి పురస్కారం వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సరళ కుమారుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది అభినందించారు.

## ఉత్తమ వైద్యాధికారిగా ఫర్వీన్

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా విజయవాడలోని ఫెరడ్ గ్రౌండ్స్ లో ఉత్తమ వైద్య సేవలు అందించినందుకు ఇబ్రహీంపట్నం వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ ఫర్వీన్ ఉత్తమ డాక్టర్ అవార్డును ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి సజన చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఫర్వీన్ మాట్లాడుతూ ఈ అవార్డు ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమిష్టి కషి వలన వచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవలను అందించేందుకు కషి చేస్తానని తెలియజేశారు.

## ఉత్తమ అధికారిగా నరేంద్రకుమార్

**ప్రజాశక్తి-విస్సన్నపేట:** ఉత్తమ ఉద్యాన అధికారిగా వరుసగా రెండో సంవత్సరం మండల ఉద్యాన అధికారి నరేంద్రకుమార్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రైతులు, అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

# చిట్టి చేతులు... చక్కని బొమ్మలు

- భారతావనికి రంగుల తిలకం దిద్దిన చిన్నారులు
- 'జయహో భారత్' ఆర్ట్ కాంటెస్ట్‌కు విశేష స్పందన

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చిన్నారుల్లో దేశభక్తి ని పెంపొందించేందుకు వారిలో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మకత శక్తిని వెలికితీసేందుకు నగరానికి చెందిన ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ , మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో రీ క్రియేట్ త్రీడీ లైఫ్ కాస్టింగ్ వారి సమర్పణలో గురువారం జరిగిన చిత్రలేఖనం పోటీలు ఆకట్టుకున్నాయి. ఎన్టీఆర్ జిల్లా కి చెందిన పలు పాఠశాలలు, కళాశాలల నుంచి వేల సంఖ్యలో విద్యార్థులు పాల్గొని జయహో భారత్ అంటూ తమ దేశభక్తిని చాటారు. కాంటెస్ట్ లో పాల్గొన్న చిన్నారులు భారతదేశంలో నాకు నచ్చిన ప్రదేశం, నేను మెచ్చిన మన భారతీయ సంస్కతి సాంప్రదాయాలు,భారత దేశం నా స్వర్గసీమ, పురోగమన వైతాళికులు అనే అంశాలపై చక్కటి చిత్రాలు చిత్రించి ఆహూతులను అలరించారు. అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు మాట్లాడుతూ చిన్నారుల్లో సజనాత్మక శక్తిని పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు చాలా ఉపయోగపడతాయని. అన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి కళనీ, కళా సంస్కతిని పెంపొందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సమిష్టి కషితో ముందుకు వెళ్తున్న ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ వర్కింగ్ కమిటీ మెంబెర్స్ సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మోడ్రన్ అకాడమీ డైరెక్టర్ సుంకర పాపారావు, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం మహిళా విభాగం అధ్యక్షురాలు కాట్రగడ్డ స్వరూపరాణి, రీ క్రియేట్ త్రీడీ లైఫ్ కాస్టింగ్ సంస్థ అధినేత పలగాని అఖిల ప్రీతి, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ అధ్యక్షుడు అనుమకొండ సునీల్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ ప్రధాన కార్యదర్శి స్ఫూర్తి శ్రీనివాస్ పర్యవేక్షించగా, ఉపాధ్యక్షుడు గిరిధర్ అరసవల్లి, సహాయ కార్యదర్శి ఎస్.పి.మల్లిక్ కాంటెస్ట్ ని సమర్థవంతంగా నిర్వహించి న్యాయ నిర్ణేతలుగా విధులు నిర్వహించారు. కోశాధికారి రమేష్ ఆర్కాల, మహిళా విభాగం అధ్యక్షురాలు అరసవల్లి సంధ్యారాణి, వర్కింగ్ కమిటీ మెంబెర్స్ లలితా సౌజన్య, శ్రావణ్ కుమార్, మేడా రజని, స్వాతి పూర్ణిమ, సుధారాణి, లోకేష్, చంద్రిక పాల్గొన్నారు.

# విద్యార్థులు మానసిక వికాసాన్ని అలవర్చుకోవాలి

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ :** విద్యార్థులు విద్యతో పాటు మానసిక వికాసాన్ని అలవర్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ సర్వే కమీషనర్ ఆఫ్ వక్ఫ్ షేక్ శీరీన్ బేగం సూచించారు. నగరంలోని పిట్జీ కళాశాల ఆధ్వర్యంలో 78 స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితం స్వాతంత్ర్యమని ఆ త్యాగధనుల స్ఫూర్తిని గుండెల్లో నింపుకుని దేశ ప్రగతికి పాటు పాడాలని పిలుపునిచ్చారు. పిట్జీ కళాశాలలో చదువుకుని నేడు ప్రఖ్యాత గాంచిన అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఫ్లోరిడా స్టూడెంట్ అధ్యక్షుడిగా ఎన్నికైన గొట్టిపాటి సూర్యకాంత్ ను అభినందించి ఘనంగా సన్మానించారు. విద్యార్థి దశలో తననెంతో ప్రోత్సహించిన కళాశాల డైరెక్టర్ పిన్నెపు రమేష్ బాబు, ఇతర అధ్యాపక బందానికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేశభక్తికి సంబంధించిన వివిధ సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాశక్తి-ఎ.కొండూరు**

ఎ.కొండూరు మండలం చీమలపాడు హరిజనవాడకు చెందిన వ్యవసాయ కూలీ మొక్కలకత్తి పుల్లమ్మ (54) బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. గురువారం మతురాలి కుటుంబ సభ్యులకు ఎన్నారై(లండన్) బొప్పెన మహినాథ్ చౌదరి, చీమలపాడు గ్రామంలోని టిడిపి నాయకుల ద్వారా రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలానే ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు ఒక నెలకు సరిపడ నిత్యావసర వస్తువులను ఆదివారం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోర్ల తిరుపతిరావు, టిడిపి నాయకులు, పర్సా వీరయ్య, న్యాయంపల్లి రామకృష్ణ, పాగాల అంజి, మొక్కల కత్తి ఆనందరావు పాల్గొన్నారు.

## లిటిల్ బ్రైన్స్‌లో ఘనంగా వేడుకలు

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్**

సిద్ధార్థ నగర్ లిలిటిల్ బ్రైన్స్లి పాఠశాలలో స్వాతంత్రదినోత్సవ వేడుకలు సందర్భంగా జెండా వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుధ ప్రవీణ ముక్తేవి ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నారులు ఎంతో ఉత్సహంతో అనేక సాంస్కతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని దేశభక్తి పాటలతో ప్రత్యేక నృత్య ప్రదర్శనలు జరిగాయి. అనేక మంది స్వతంత్ర సమరయోధులు త్యాగాలు గుర్తు చేశారు. విద్యార్థులు దేశభక్తితో భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భారత దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని పాఠశాల డైరెక్టర్ ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ఫణి ప్రసాద్ ముక్తేవి తెలిపారు.

**ప్రజాశక్తి-తిరువూరు:** విద్యార్థులు సోషల్ మీడియాను అవసరం మేరకే విని యోగించుకోవాలని తిరువూరు ఎస్ఐ సత్యనారాయణ సూచించారు. తిరువూరు బాలోత్సవం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి తిరువూరు బోసుబొమ్మ సెంటర్ ఎస్ బిఐ ఎటిఎం ఏరియాలో నిర్వహించిన ఆట, పాట

# అలరించిన సాంస్కృతిక కళారూపాలు

సాంస్కతిక కళారూపాల కార్యక్రమానికి ఎస్ఐ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులలో సజనాత్మక ఆలోచనలుపెంపొందించడానికి, వారిని ఉత్సాహ పరచడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడటానికి కషి చేస్తున్న తిరువూరు బాలోత్స వం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం నిర్వహులను అభినం దించారు. విద్యార్థులు ఎక్కువ మంది టీవీ, ఫోన్ లకు బానిసలవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. అవస రం మేరకే వాటిని ఉపయోగించుకొనేవిధంగా తల్లిదం డ్రులు శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు. వివిధ దేశభక్తి, జానపద పాటలకు విద్యార్థులు చేసిన నత్యాలు అంద రినీ అలరించాయి. ఈకార్యక్రమంలో సప్తగిరి గ్రామీణ బాంక్ రిటైర్డ్ మేనేజర్ పసుమర్తి వెంకటేశ్వరావు, ఎస్ బిఐ మేనేజర్ బిహెచ్‌ఎల్.ప్రసాద్, తిరువూరు బాలోత్సవం, సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాధ్యులు ఎం.హరికృష్ణ, కె.పాపారావు, ప్రజా సంఘాల బాధ్యులు ఎం.నాగేంద్రప్రసాద్, ఎల్.గంగాధర్, ఎ.రవి, బి.వెంకటేశ్వరావు, ఎస్.వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసరావు, ఎం.చింతయ్య, కె.వి.రత్నం, భరతకుమారి, సిహెచ్.మోహన్ కృష్ణ, సత్యనారాయణ, ఎస్. కె.జాన్‌మియా, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

జెండా వందనం చేస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా)** : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గురువారం స్థానిక పోలీసు కవాతు మైదానంలో దేశ స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని నింపేలా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. లేడియాంప్తిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాడుదామా స్వేచ్ఛా గీతం.. పాటకు, నిర్మల హై స్కూల్ విద్యార్థులు ఏక్ తేరా నామ్ సాంచ.., చిన్నాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు హర్ ఘర్ తిరంగా.., శ్రీ చైతన్య ఉన్నత పాఠశాల విద్యార్థులు కందోసే మిల్ తే హై కందో.. మచిలీపట్నం మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నమో నమో జనని.., సెయింట్ జాన్స్ హై స్కూల్ విద్యార్థులు పుణ్యభూమి నాదేశం నమో నమామి.., కోలవెన్ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు యోగ ప్రదర్శనతో కూడిన దేశభక్తి గేయం, ఉయ్యూరు విశ్వశాంతి పాఠశాల విద్యార్థుల బ్యాండ్ ప్రదర్శనతో ఆహుతులను అలరించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన చిన్నాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొదటి బహుమతి పొందగా, నిర్మల హై స్కూల్ ద్వితీయ, కోలవెన్ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తతీయ బహుమతులను పొందాయి.

**స్టాల్స్ ప్రదర్శన లో ప్రథమ బహుమతి పొందిన ఉద్యాన శాఖ**

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గురువారం స్థానిక పోలీసు కవాతు మైదానంలో వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ స్టాల్స్ ను తిలకించారు. ఈ ప్రదర్శనలో ఉద్యానవన శాఖ ప్రథమ బహుమతి పొందగా, విభిన్న ప్రతిభావం తులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమం, అటవీ శాఖలు వరుసగా ద్వితీయ, తతీయ బహుమతులు పొందాయి. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ, పట్టణ పేదరిక నిర్మూ లన సంస్థ, జిల్లా వ్యవసాయ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా మహిళా భివద్ధి శిశు సంక్షేమం, అటవీశాఖ, మత్స్య, ఉద్యానవన శాఖ, ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్యపు పథకం, ఆంధ్రప్రదేశ్ పట్టణ గహ నిర్మాణ మౌలిక సదుపాయాల అభివద్ధి సంస్థ, గ్రామ రక్షిత మంచినీటి సరఫరా విభాగం, బీసీ ఎస్టీ కార్పొరేషన్ లు, సాంప్రదాయేతర ఇంధన వనరుల శాఖ, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభా వంతులు, హిజ్రాలు, వయోవద్ధుల సంక్షేమ శాఖలు, రైతు సేవా కేంద్రాలు, పశు యంత్ర సేవా కేంద్రాలు రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న వివిధ సంక్షేమ పథకాల వివరాలతో స్టాల్స్ ను ఏర్పాటు చేశాయి.ఇన్చార్జి డిఆర్ఓ శ్రీదేవి, బందరు ఆర్డిఓ ఎం వాణి, ఆయా శాఖల అధికారులు జాయింట్ కలెక్టర్ తో పాటు ఉన్నారు.

**అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేత**

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరచిన మొత్తం 533 వివిధ శాఖల ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు గురువారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ డికె బాలాజీ, జాయి ంట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందించారు.

ప్రశంసాపత్రాలు అందుకుంటున్న అధికారులు

## స్వాతంత్ర్య వేడుకల్లో చల్లపల్లి సర్పంచ్

**ప్రజాశక్తి-చల్లపల్లి** : దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోటలో గురువారం జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి పాల్గొన్నారు. సుపరిపాలన, క్లీన్ అండ్ గ్రీన్ తో పాటు పలు అంశాల ప్రాతిపదికగా ఆంధ్రప్రదేశ్ నుంచీ ఎంపికైన ఐదుగురు మహిళా ప్రజాప్రతినిధుల్లో కృష్ణకుమారి ఒకరు. ఎర్రకోటలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జాతీయ జెండాను ఎగురవేసే ప్రతిష్టాత్మక వేడుకల్లో చల్లపల్లి సర్పంచ్ ప్రత్యేక అతిధిగా పాల్గొనటం గర్వకారణం. భర్త పైడిపాముల రాజేంద్రతో కలిసి కృష్ణకుమారి పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

**ప్రజాశక్తి-చల్లపల్లి** : స్వాతంత్ర దినోత్సవం పరిష్కరించుకొని మండ ల పరిధిలోని పురిటి గడ్డలోని గ్రామ పంచా యతీ, ప్రభుత్వ పాఠ శాలలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు పల్లి కొండ హేమలత, కైలా సుబ్బారావు, సిహెచ్ ఆదాం, పాతూరి కళ్యాణి, గంజి పావనిలను గురువారం గ్రామ ప్రముఖులు పులివర్తి సురేష్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దేవరపల్లి సురేష్ ఘనంగా సన్మానించారు. .ఈ సందర్భంగా కార్మికులతో కలసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో బలుసుపల్లి, నాగలక్ష్మి, జి. కోటేశ్వరరావు, దుర్గారావు ఎస్ఎంసి చైర్మన్ కట్టా కనకదుర్గ,మద్దాల నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం: వెనిగండ్ల

**ప్రజాశక్తి - గుడివాడ** : రాష్ట్రంలో ప్రతిఒక్కరి భవితకు బంగారు బాటలు వేస్తున్న సీఎం చంద్రబాబుకు రుణపడి ఉంటామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గురువారం సీఎం చంద్రబాబు, భువనేశ్వరి దంపతులతో కలిసి గుడివాడలో తుమ్మల రామబ్రహ్మం పార్కులో అన్న క్యాంటీన్ పునః ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన స్వల్ప వ్యవధిలోనే ఐదు హామీలపై సంతకాలు చేసి అభివద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపి బాలశౌరి, ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావ్, బోడే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పింగళి వెంకయ్య విగ్రహావిష్కరణ

**ప్రజాశక్తి-గూడూరు** : పెడన నియోజక వర్గం గూడూరు మండలం గూడూరు గ్రామంలో 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిపి పెట్రోల్ బంకు వద్ద గురువారం పింగళి వెంకయ్య విగ్రహా విష్కరణ చేసి, 100 అడుగుల జాతీయ జెండాను మంత్రి కొల్లు రవీంద్ర, పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాసు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య, మచిలీపట్నం జనసేన ఇంచార్జ్ బండి రామకృష్ణ , మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత

**ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లిలో ఈనెల14 రాత్రి జనజాగరణ కార్యక్రమంలో భాగంగా సిఐటియు రైతు మహిళా సంఘం ఆధ్వర్యంలో బాలబాలికలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సిఐటియు రైతు మహిళా సంఘం ఆధ్వర్యంలో విజేతలకు సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, రైతు సంఘం మండల కార్యదర్శి లంక దాసుల అజయ్ ఘోష్, మహిళా సంఘం మండల కార్యదర్శి మాజేటి పద్మ, ముఖ్య ఆహ్వానితులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు పరుచూరి ధనశ్రీ చేతుల మీదగా గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం కొమ్మలపాటి రవి , రుద్రపాక మాధవిప్రభాకర్ (టీచర్) పర్యవేక్షణలో నిర్వహించారు. మొదటి బహుమతిని సమీరా, దీపిక,చైతు,విజయ్ పవన్, చరిత శ్రీ, రెండవ బహుమతి మానస, ముగ్ద, వివేక్, వేదశ్రీ, మూడవ బహుమతిని ధరణి ,విజ్జు సాధించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాశక్తి-ఉంగుటూరు** : విద్యా వ్యాప్తికి పూర్వ విద్యార్థుల ప్రోత్సాహం అభినందనీయం అని ఉంగుటూరు ఎంఇఓ-2 జె. సాంబశివరావు అన్నారు. మండలంలోని వెల్దిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1982 - 83 పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతిని ఎంఇఓ చేతులు మీదుగా అందించారు. అగ్నిపర్తి దాసుకు ప్రథమ బహుమతి,రూ 5000లు, గొల్లపల్లి జ్యోతికి ద్వితీయ బహుమతిగా రూ 3000లు, ద్వితీయ బహుమతిగా వడ్లమూడి సందీప్ నకు రూ 2000లు అందజేశారు. అలాగే 1982 -83 సంవత్సరంలో పదవ తరగతి అత్యధిక మార్కులు సాధించిన పూర్వ విద్యార్థులు కాట్రగడ్డ సంధ్యారాణి, క్రీ"శే చదలవాడ రాంబాబు, డొంకాడ వరప్రసాద్ ,పెద్దిరెడ్డి, కాకాని సాంబశివరావు లకు బహుమతులు మెమెంటోలు అందజేశారు. వెల్దిపాడు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు దుర్గాప్రసాద్ను, ఎంఇఓ-2 సాంబశివరావు ను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లాం నాగేశ్వరరావు, ఎంపిపి 2 కె చంద్రశేఖర్, పూర్వ విద్యార్థులు టివి లక్ష్మణస్వామి , మల్లేశ్వరరావు, రాంబాబు, సాంబశివరావు, లక్ష్మీ కుమారి, సంధ్యా రాణి, వాణి, అన్నపూర్ణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రత్న ప్రసాద్‌ను సన్మానిస్తున్న మేడిమిక్స్ కంపెనీ ప్రతినిధులు

# విద్యార్థులకు సబ్బుల పంపిణీ

**ప్రజాశక్తి-గన్నవరం** : ఆయుర్వేదిక్ సోప్ మెడిమిక్స్ వల్ల ఉపయోగాలు ఎన్నో ఉన్నాయని అవా నేచురల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (మెడిమిక్స్) ఎస్.ఆర్. ఎస్ఎస్ఎం. బి.హెచ్.వి కోటేశ్వరరావు తెలిపారు. గన్నవరం మండలం కేసరపల్లి వికేఆర్ కళాశాలలో గురువారం మేడిమిక్స్ కంపెనీ ఆధ్వర్యంలో మేడిమిక్స్ వల్ల కలిగే ఉపయోగాలు పై అవగాహన, ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు సోపులు ఉచితంగా పంపిణీ చేశారు. అధ్యాపకులు, సిబ్బందికి మేడిమిక్స్ సబ్బులు, మేడిమిక్స్ హ్యాండ్ వాష్ లిక్విడ్ అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ మనిషి ఆరోగ్య పరిరక్షణలో ఆయుర్వేదిక్ వైద్యం ప్రముఖ పాత్ర పోషిస్తుందని చెప్పారు. మన భారత దేశంలో తయారయ్యే సోప్‌ల్లో మేడిమిక్స్ ఒకటి అన్నారు. వేపాకుతో ఆయుర్వేదిక్ పద్ధతిలో ఈ సోప్ తయారీ అవుతుందని, మన శరీర రక్షణకు దోహద పడుతుందని చెప్పారు. భారతదేశంలో దీని వాడకం పెరుగుతుందన్నారు.యువకులు అధికంగా వినియోగిస్తున్నట్లు తెలిపారు. కంపెనీ తరపున సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు వివరించారు. ఈ సబ్బు వాడకం వల్ల కలిగే మరికొన్ని ప్రయోజనాలను వివరించారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ రత్న ప్రసాద్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎస్.ఎస్.ఎం. కె మురళి, ఏఎస్ఎమ్.ఏ.నాగేశ్వరరావు, టీఎస్ఐలు బాల శంకర్రావు, పి. శ్రీనివాసరావు, వికేఆర్ కళాశాల కరస్పాండెంట్ రత్న ప్రసాద్, ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తిని పెంపొందించుకుందాం

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** ఎంతోమంది మహనీయుల పోరాటంతో స్వాతంత్రం సాధించుకున్న మనదేశం పట్ల ప్రతి విద్యార్థి భక్తి భావంతో, దేశ ఆచార, వ్యవహారాలను గౌరవించడం ద్వారా దేశభక్తిని పెంపొందించుకోవాలని ప్రకాశ స్పెక్ట్రో కాస్ట్ లిమిటెడ్ చైర్మన్ టి. ప్రకాశరావు అన్నారు.

ఎనికే పాడు విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్లాదంగా సాగాయి. కార్యక్రమంలో విజ్ఞాన విహార ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి ఎం.గోవిందరావు, వైదేహి కౌశలం ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, విద్యా భారతి కార్యనిర్వాహక కార్యదర్శి కన్నా భాస్కర్, జెఎస్ఎస్ అధ్యక్షులు సుబ్రహ్మణ్య శాస్త్రి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ

**ప్రజాశక్తి-విజయవాడ:** స్థానిక 15వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గా జన్మదిన వేడుకలు సందర్భంగా రెండు వేల మందికి మజ్జిగ పంపిణీ చేయడంతో పాటు స్వీట్లను పంపిణీ చేశారు.

స్థానిక డివిజన్ ప్రజలు, పెద్దలు, పలువురు కార్పొరేటర్లు దుర్గాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ల చెల్లారావు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు నగదు బహుమతి

**ప్రజాశక్తి-రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్ లో 78వ స్వతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా 2024 పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతిగా 15 వేల రూపాయలు రెండో బహుమతి 10 వేల రూపాయలు మూడో బహుమతి కింద ఎనిమిది వేల రూపాయలను బొమ్మిన కోటేశ్వరరావు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి, జానలపాటి వేణుగోపాల్ రెడ్డి, స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ నమ్మిక శోభన్ బాబు, హై స్కూల్ హెడ్మాస్టర్ ధర్మశీల, రెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ మల్లాది రాణి, రెడ్డిగూడెం ఉపసర్పంచ్ కొండపల్లి బాబు, చాట్ల చందా, మల్లాది పోతురాజు పాల్గొన్నారు.

## హెల్మెట్లు పంపిణీ

**ప్రజాశక్తి-గంపలగూడెం:** పోలీసులే వాహనదారులకు ఆదర్శప్రాయులుగా ఉండాలన్నదే తమ ధ్యేయమని, స్థానిక సిద్ధి గణపతి హెూండా షోరూం యాజమాన్యం కోరింది.ఈ మేరకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక పోలీసులకు హెల్మెట్లు అందజేసింది. ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి కుటుంబానికి భరోసాగా ఉండాలని కోరింది. అనుబోతు సీతారామ మాధవ్, మరీదు రామకృష్ణ అందజేసిన వారిలో ఉన్నారు.

## విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అందజేత

**ప్రజాశక్తి-విస్సన్నపేట:** 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కెనరా బ్యాంకు నరసాపురం ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ విద్యా జ్యోతి స్కాలర్ షిప్స్ కార్యక్రమం ద్వారా ఎస్‌సి, ఎస్‌టి బాలికలకు 5, 6, 7తరగతులు రూ.3 వేలు, 8, 9, 10 తరగతులకు 5 వేల రూపాయలు మేనేజర్ నరసింహారావు, హెచ్‌ఎం శోభాలత, సర్పంచ్ నాగమణి ఆధ్వర్యంలో అందజేశారు.

## విద్యుద్ఘాతానికి గేదె మృతి

**ప్రజాశక్తి-గంపలగూడెం:** విద్యుద్ఘాతానికి గురై సూడి గేదె మృతిచెందిన సంఘటన గురువారం మధ్యాహ్నం జరిగింది. స్థానిక వడ్డెర కాలనీకి చెందిన బండి లక్ష్మయ్య-ఏడుకొండలుకు చెందిన గేదెగా చెప్పారు. రామమోహన్ థియేటర్ ఎదురు రోడ్డులో ఉన్న ఖాళీ ప్రదేశాల్లో మేత మేస్తూ గేదెలు తిరుగుతున్నాయి. ఈ పరిస్థితుల్లో సముద్రాల మల్లికార్జునరావు ఇంటికి ఆనుకుని ఉన్న విద్యుత్ స్తంభానికి గేదె రాసుకోవడంతో అక్కడికక్కడే నీటి కాలువలో విరుచుకు పడి మృతిచెందింది. గేదె విలువ లక్ష రూపాయలు ఉంటుందని, తనకు న్యాయం చేయాలని యజమాని కోరుతున్నారు.

# స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో నగరాభివృద్ధి

### మేయర్ రాయన భాగ్యలక్ష్మి

**ప్రజాశక్తి-విజయవాడ**

స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో విజయవాడ నగరాభివృద్ధికి ప్రతిఒక్కరూ కలిసి కట్టుగా కృషి చేయాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గురువారం ఉదయం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా విజయవాడ నగర పాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్

ధ్యానచంద్ర, మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి జాతీయ జెండా పతాకావిష్కరణ చేసి జెండా వందనం చేశారు. ఎన్‌సిసి, ఆర్మీ, నేవీ, ఎయిర్ వింగ్, విద్యార్థుల నుంచి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ ధ్యానచంద్ర గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, కార్పొరేటర్లు ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి),

బోయి సత్యబాబు, రహమ్‌తున్నీసా, షాహినా సుల్తానా, అడిషనల్ కమిషనర్ (జనరల్) డాక్టర్ ఏ మహేష్, అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) కెవి సత్యవతి, చీఫ్ సిటీ ప్లానర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ ఏం ప్రభాకర్ రావు, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి రత్నావళి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సజన, అకౌంట్స్ ఎగ్జామినేనర్ చక్రవర్తి, ఎకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాకం రెపరెపలు

**ప్రజాశక్తి-విజయవాడ:** స్థానిక సత్యనారాయణపురం గిరివీధిలో సత్యన్నారాయణపురం అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, బాల బాలికలకు, స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం పరిరక్షణకు మరో స్వాతంత్ర్య ఉద్యమం సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. నేడు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఒక మొక్కుబడిగా, ఒక తంతుగా మార్చారని ధ్వజమెత్తారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్ఫూర్తిని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూపతి రమణారావు, టి.ప్రవీణ్, మురళి, సాగర్, రమేష్, రాజాలు, రెడ్డి, రాంబాబు, సైదులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. స్థానిక పిఎన్ బస్‌స్టేషన్ ఆటో స్టాండ్ సెంటర్‌లో సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి బి రూబెన్‌కుమార్, యూనియన్ నాయకులు ఎన్ రాఘవయ్య, వెంకటేశ్వర్లు, వాజా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. కృష్ణలంక 21వ డివిజన్‌లో ప్రజాసంఘాలు, పౌరసంక్షేమ సంఘం, సిఐటియు, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పౌర సంక్షేమ సంఘం జిల్లా కన్వినర్ దోనేపూడి కాశీనాథ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పుప్పాల కృష్ణ, సిఐటియు నగర కమిటీ సభ్యులు కోరాడ రమణ పాల్గొన్నారు. రాణిగారితోట 17వ డివిజన్ సుందరయ్య గ్రంథాలయం వద్ద జాతీయ జెండాను టి.చంద్రశేఖర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కందుకూరి వెంకటేశ్వరరావు, వై కృష్ణ, ఎ కోటిరెడ్డి, ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాణిగారితోట గుంటూరు బాపనయ్య నగర్‌లో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పుప్పాల కృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు వై.కష్ణ, స్థానిక పెద్దలు టి.చంద్రశేఖర్, కందుకూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. న్‌టిఆర్ జిల్లా నగర పోలీసు కమిషనరేట్‌లో కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. స్థానిక విజయవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు కె.చంద్రమౌళి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ అదనపు జిల్లా సెషన్ జడ్జి ఎ సత్యానంద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎ.శివరామ్‌ప్రసాద్ (రాజ), ఉపాధ్యక్షులు జి వెంకటరామశర్మ పాల్గొన్నారు. సత్యనారాయణపురం చిత్తరంజన్ గ్రేడ్ 2 శాఖా గ్రంథాలయంలో డివిజన్ కార్పొరేటర్ శర్వాణిమూర్తి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ పాల్గొన్నారు. ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి కె.రమాదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆర్‌డిఓ బిహెచ్ భవానీశంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక పిఎన్ బస్‌స్టేషన్‌లో ఎన్‌టిఆర్ జిల్లా ప్రజా రవాణాధికారి ఎం.యేసుదానం అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్‌ఆర్‌టిసి విజయవాడ జోన్-2 కె.గోపినాథ్‌రెడ్డి, ఎన్‌టిఆర్ జిల్లా వర్క్స్ మేనేజర్ సత్యనారాయణ, డిప్యూటీ మెకానికల్ ఇంజినీర్ నీలిమ, పిఒ అలివేలు మంగ పాల్గొన్నారు.

**జగ్గయ్యపేట:** పట్టణంలోని 31వ వార్డు విష్ణు ప్రియనగర్‌లో జాతీయ జెండాను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, టిడిపి జిల్లా అధ్యక్షులు నెట్టెం శ్రీ రఘురామ్ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు. **అజిత్ సింగ్‌నగర్:** న్యూ రాజరాజేశ్వరిపేటలో సిపిఎం డివిజన్ కార్యదర్శి డి.శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. **నందిగామ:** నందిగామ పట్టణంలో సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె.గోపాల్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్. సిఐటియు నాయకులు జంగా దామోదర్, హుసేన్, మున్సిపల్ వర్కర్ యూనియున్ నాయకులు దాసవరపు సైదా పాల్గొన్నారు. పట్టణంలోని సబ్‌జైల్లో జైలు సూపరిటెండెంట్ చదల సీతారామారావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. **ఇబ్రహీంపట్నం:** డాక్టర్ నార్లతాతారావు తాప విద్యుత్ కేంద్రంలో చీఫ్ ఇంజినీర్ టి.నాగరాజు జాతీయ పతాకాన్ని ఎగురవేసి సెక్యూరిటీ, అగ్నిమాపకదళం, ప్రత్యేక రక్షణదళ సిబ్బంది కవాతు వందనం స్వీకరించారు. క్వారీ కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.కళ్యాణ్, సిఐటియు మండల కార్యదర్శి యం మహేష్, జిల్లా నాయకులు ఎం. సోమేశ్వరరావు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్‌లోని ఖాదర్ సెంటర్లో కార్పొరేటర్ బి సత్యబాబు పాల్గొని

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు బాబూరావు

పతాకావిష్కరణ చేశారు. కేబీఎన్ కాలేజీ వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని సత్యబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర అధ్యక్షురాలు జి ఆదిలక్ష్మి, ఆవాజ్ నగర కన్వీనర్ ఎస్‌డి భాషా సిఐటిఐ నాయకులు ఎస్ సుబ్బారెడ్డి, సూరిబాబు, పి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్.కె జానీ పాల్గొన్నారు. 52వ డివిజన్లో పోస్ట్‌మెన్ గ్రంథాలయం వద్ద బాలబాలికులకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. భవానీపురం ఎన్డీయే కార్యాలయంలో జాతీయ జెండాను పశ్చిమ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి), విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్‌తో ఆవిష్కరించారు. ఇగ్నోలో... ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రాంతీయ కేంద్రంలో డాక్టర్ దోనెపూడి రామాంజనేయ శర్మ ఘనంగా నిర్వహించారు. స్థానిక మిల్క్ ఫ్యాక్టరీ ఆవరణలో జాతీయ పతాకాన్ని కష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు పాల్గొన్నారు. విద్యాంజలి హైస్కూల్‌లో, పశ్చిమ ఎంఆర్‌ఓ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు ఆధ్వర్యంలో 15 ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

### పోలీస్ అధికారులకు అవార్డులు

**విజయవాడ:** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించిన అనంతరం సిటీ ఆర్మడ్ రిజర్వు గ్రౌండ్‌లో ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ శాఖలో చేసిన విశిష్ట సేవలకు ఉగాది -2024 పురస్కరించుకుని ఉత్తమ సేవా సేవా పతకాలు పొందిన పోలీస్ అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన , డిప్యూటి పోలీస్ కమీషనర్ టి.హరికష్ణ అవార్డులను అందించి అభినందించారు. ఉత్తమ సేవా, సేవా పతకాలు పొందిన వారిలో సైబర్ క్రైమ్ సిఐ బి.గుణరాం, సిటిఎఫ్ సిఐ కే.శ్రీధర్ కుమార్,సిఎఆర్ ఆర్ఐ పి.అప్పారావు, సిఎఆర్ ఆర్ఐ బి.శ్రీకాంత్ నాయక్, మూడవ ట్రాఫిక్ ఎఎస్ఐ ఎస్.వి.ఎన్.డి.మల్లేశ్వర రావు,సిఎస్‌బి హెచ్‌సి ఎన్.వీర వెంకటేశ్వర రావు,సిఎఆర్ ఎఆర్‌హెచ్‌సి ఎన్.మధుబాబు సిఎఆర్ ఎఆర్‌హెచ్‌సి జే.బసవరాజు, సిఎఆర్ ఎఆర్‌హెచ్‌సి టి.కిశోర్ బాబు ఉన్నారు.

ఆటో వర్కర్స్ ఆధ్వర్యంలో...

జగ్గయ్యపేటలో...

భవానీపురంలో...

# వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు

గుడివాడలోని టిడ్కో గృహాల వద్ద జెండా ఎగురవేస్తున్న దృశ్యం

**కృష్ణాజిల్లా వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మచిలీపట్నంలోని పోలీసు కవాతు మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో రాష్ట్ర ఎక్సైజ్ శాఖామంత్రి కొల్లు రవీంద్ర పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జరిగినకార్యక్రమంలో జాతీయ జెండాను కలెక్టర్ డికె బాలాజీ ఆవిష్కరించారు. ఇంకా జిల్లాలో పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో రాజకీయ నాయకులు, అధికారులు పాల్గొని జెండాను ఎగురవేసి దాని విశిష్టితను తెలియజేశారు.**

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** ఎందరో మహనీయుల త్యాగాలను స్మరించు కుంటూ వారి ఆదర్శాలను పాటిస్తూ దేశ అభివద్ధికి కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపు నిచ్చారు. గురువారం నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. తొలుత జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి మహాత్మా గాంధీ, భరతమాత చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టరేట్ ప్రాంగణంలోని తెలుగు తల్లి విగ్రహానికి కూడా వారు పూలమాలలు వేసి గౌరవ వందనం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బోర్డుపై సంతకాలు చేశారు. తదుపరి జాతీయ పతాకాన్ని చేత పట్టుకొని విద్యార్థుల ర్యాలీని కలెక్టరేట్ నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్, ఇన్చార్జి డిఆర్ఓ శ్రీదేవి, మచిలీపట్నం ఆర్ డి ఓ ఎం వాణి, సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకులు వెంకటేశ్వర ప్రసాద్, కలెక్టరేట్ ఏవో వీరాంజనేయ ప్రసాద్, డిఎస్పి సుభాని పాల్గొన్నారు .**ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** ఎందరో మహానుభావుల త్యాగాలతో సాధించిన స్వాతంత్ర్యం అనంతరం అనేక అడ్డంకులను అధిగమించి నేడు వికసిత భారత దేశం ఆవిష్కతం అవుతోందని కష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం కష్ణా విశ్వవిద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాసరావు జాతీయ పతాకంను ఎగురవేశారు. తొలుత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్ సి సి కాడేట్ లు నుండి గౌరవ వందనం స్వీకరించారు. పలు అంశాలపై నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేత లకు ప్రశంసా పత్రాలను అందించారు. ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.రిజిస్ట్రార్ ఆచార్య కె శోభన్ బాబు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధాన ఆచార్యులు ఆచార్య ఎన్ ఉష, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబుపాల్గొన్నారు. అలాగే జనసేన పార్టీ మచిలీపట్నం కార్యాలయంలో మచిలీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి బండి రామకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే మచిలీపట్నం కష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరగిన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వింత సంజీవరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మచిలీపట్నం కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ మతీన్, కె గణేష్ బాబు పాల్గొన్నారు.**ప్రజాశక్తి గూడూరు :** గుడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్ పోతన కష్ణారావు జెండా ఆవిష్కరించారు. అన్నం హరి రామ కష్ణ, ఎన్ ఏ బేగ్, పోతన రామోజీ, యర ప్రసాద్, డొక్కు నాగరాజు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెడన :** మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్, కమిషనర్ బి వెంకట రామయ్య, ఏఈ రామాంజనేయులు పలువురు అధికారులు, సిబ్బంది జాతీయ జెండాను ఎగరవేశారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏ ఈ జయరాం, సిబ్బంది జాతీయ జెండాను ఎగరవేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రెహమాన్, ఆర్ఐ మణికుమార్ వీఆర్వోల సంఘ అధ్యక్షుడు పరసా గోవిందరాజులు జాతీయ జెండాను ఎగరవేశారు. పట్టణ పోలీస్ స్టేషన్ లోని ఎస్సై సూర్య శ్రీనివాసరావు, ఏఎస్ఐ సురేష్ కుమార్ సిబ్బంది జాతీయ జెండాను అనంతరం ఎగరవేశారు. బల్లిపర్రు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ జోగి నాగ వరలక్ష్మి జాతీయ జెండాను ఎగరవేశారు. **ప్రజాశక్తి-గన్నవరం :** మండలంలె ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో, కళాశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. పోలీస్ స్టేషన్, కోర్టులోను జండాల ఆవిష్కరణలు జరిగాయి. కేసరపల్లి వేములపల్లి కోదండరామయ్య కళాశాలలో జాతీయ జెండాను కళాశాల కరస్పాండెంట్ రత్న ప్రసాద్ ఆవిష్కరించారు. మెరిట్ విద్యార్థులకు ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు నగదు రివార్డులు అందించారు. ఎంపిడీవో కార్యాలయం వద్ద ఇంచార్జ్ ఎంపీపీ సుధీర్ జండా ఎగరవేశారు. విజయవాడ రూరల్ మండలం ఎనికెపాడు లోని హ్యాపీ చిల్డ్రన్స్ డెవలప్మెంట్ అండ్ రిహాబిటేషన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు హాజరై జాతీయ జెండా ఎగురవేసి జెండా వందనం చేశారు. ఒక చిల్డ్రన్ డెవలప్మెంట్ అండ్ రిహాబి లేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసి అనేక మంది పిల్లల్లో మానసిక ఎదుగుదలకు సహకరిస్తున్న స్కూల్ నిర్వాహకు రాలు త్రిపురనేని గాయత్రి దేవినీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభినందించారు. మాజీ సర్పంచ్ కోనేరు పెదబాబు , టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ చాగంటిపాటి కష్ణ , టీడీపీ నాయకులు గూడవల్లి నరసయ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నవీన్ కుమార్, మండల అభివద్ధి కార్యాలయంలో ఎంపీపీ కాసాని వేద సుప్రజ, వీరంకి ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ కాసాని నాగేశ్వరమ్మ, తాడంకి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు,కపిలేశ్వపురం ఉన్నత పాఠశాలలో వేడకలు నిర్వహించారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** గాంధీ క్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి గాంధీ క్షేత్రం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ జాతీయ జెండాను ఎగుర వేశారు. గాంధీ విగ్రహానికి నియోజకవర్గ యువ నాయకులు మండల వెంకట్ రామ్ పూలదండలు వేసి నివాళు లర్పించారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ తుంగల సుమతి దేవి జాతీయ జెండాను ఎగుర వేయగా పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా జండా ఎగరవేశారు. విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద జరిగిన వేడుకలలో అవనిగడ్డ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేగా పాఠశాల కరస్పాండెంట్ పండ్రాజు లంకమ్మ ప్రసాద్ పాల్గొన్నారు. సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ మేనేజర్ రవితేజ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అవనిగడ్డ పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ జెండాను నూతనంగా విధుల్లో చేరిన సీఐ విజయ్ కుమార్ ఎగురవేశారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** మండల పరిషత్ కార్యాలయం వద్ద నెరుసు రాజ్యలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కంకిపాడు పంచాయతీ కార్యాలయంలో సీనియర్ బిల్ కలెక్టర్ గా పని చేస్తున్న కొడాలి శ్యాంప్రసాద్ కు ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పులి శ్రీనివాసరావు జాతీయ జెండాను ఎగురవేశారు. 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని సుంకర కీర్తనకు పాఠశాల ఉపాధ్యాయుని కొండేటి స్వర్ణలత 3 వేల రూపాయలు నగదు బహుమతిని గ్రామ సర్పంచ్ వరప్రసాద్ చేతుల మీదుగా కీర్తనకు అందించారు.**ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** ప్రభుత్వ పాఠశాలలో దాతలు సహకారంతో విద్యార్థులకు నోటు పుస్తకాలు, అవసరమైన స్టడీ మెటీరియల్ను పంపిణీ చేశారు. పెనమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ సర్పంచ్ సూరపనేని వెంకటేశ్వ రరావు సహకారంతో రూ.15 వేల విలువచేసే నోట్ పుస్తకాలను, పిఎసిఎస్ అధ్యక్షులు తలసిల శ్రీనివాస ప్రసాద్ సహకారంతో విద్యార్థులు కూర్చోవడానికి అవసరమైన రూ. 10000 విలువ చేసే గ్రీన్ మ్యాట్, టార్పాలిన్ బహుకరించారు. యాకుమూరు పాఠశాలలో చొప్పవరపు నాగ సుబ్రహ్మణ్యం సహకారంతో రూ. 20, 000 విలువచేసే నోట్బుక్స్ ను ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధీర్ టింబర్ డిపో అధినేత నూకల సాంబశివరావు, గ్రామ సర్పంచ్ గాదె కనకదుర్గ చేతుల మీదుగా అందించారు. చాగంటిపాడు గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు వీరపనేని శివరాం ప్రసాద్ చేతుల మీదగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** చల్లపల్లి పంచాయతీలో ఉప సర్పంచ్ ముమ్మనేని రాజ్ కుమార్ (నాని ) లక్ష్మీపురం, మంగళాపురం, కొత్త మాజేరు, వక్కలగడ్డ, పాగోలు, పురిటిగడ్డ, నడకుదురు పంచాయతీలలో గ్రామ సర్పంచులు కొల్లూరి కోటేశ్వరరావు, డొక్కు నాగేశ్వరరావు, కల్లేపల్లి నాంచారమ్మ, వల్లూరి ఉమా, తోట శ్రీనివాసరావు, మాతంగి రమ్య, గొరిపర్తి సురేష్ లు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక కార్యాలయంలోచల్లపల్లి తహశీల్దార్ కార్యాలయంలలో తహశీల్దార్ వనజాక్షి. డీటీ కుమార్, సీనియర్ అసిస్టెంట్ కష్ణమోహన్, సర్వేయర్, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోట విజయ రాధిక, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. చల్లపల్లి మండల జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ టౌన్ అధ్యక్షులు బొందలపాటి వీరబాబు ఆధ్వర్యంలో జరిగాయి. ముఖ్య అతిథిగా నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్ రామ్ పాల్గొన్నారు.**ప్రజాశక్తి-మొవ్వ :** అవురుపూడి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు తమ్ము నాగరాజు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మహనీయుల అరుదైన చిత్రాలతో కూడిన ఫోటో గ్యాలరీని పాఠశాలలో గ్రామ సర్పంచ్ శ్రీమతి ఏనుగ ఝూన్సీలక్ష్మి ప్రారంభించారు .స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ వెల్లంపల్లి లక్ష్మణ చేత జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఉప సర్పంచ్ చేబ్రోలు రంగమ్మ, దాసి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి - గుడివాడ :** స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో పద్మావతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ఏలూరురోడ్డులోని కోర్టు భవన సముదాయాల ఆవరణలో 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి జి.సుబ్రహ్మణ్యం, జెండాను ఎగురవేశారు. స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి నియోజకవర్గ కార్యాలయం వద్ద జాతీయ జెండాను మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని మహత్మ గాంధీ మండపలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శొంఠి దామోదరరావు, వడ్డాది రాజేష్ పాల్గొన్నారు. ఎస్‌పిఎస్ మున్సిపల్ పాఠశాలలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము జాతీయ జెండాను ఎగురు వేశారు. టిడ్కో కాలనీలో సిపిఎం టిడ్కో కాలనీ అభివద్ధి కమిటీ, సిపిఎం సానుభూతి పరుల శాఖల ఆధ్వర్యంలో జాతీయ జండాను టి కాలనీ అభివద్ధి కమిటీ ఉపాధ్యక్షులు సయ్యద్ నూరున్నిసా, ఏం.శివరామ్ ప్రసాద్‌లు ఎగురవేశారు. సిపిఎం జెండాను సిపిఎం పట్టణ కమిటీ సభ్యురాలు బసవ అరుణ ఎగురవేశారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠికను సభ్యులచే ప్రమాణం చేయించారు. ఎర్ర జెండా భారత స్వతంత్ర పోరాటంలో చేసిన త్యాగాలను సభలో వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం సహాయ కార్యదర్శి ఆదినారాయణ, షేక్ చాన్ భాష, ఆక్సరీ సభ్యులు రంగారావు, కే.దుర్గ, బక్క నాగేశ్వరరావు, అప్పలనాయుడు పోరాట కమిటీ సభ్యులు నజ్మ, మేరమ్మ, గోరుపర్తి మాధవి, రెడ్డి విజయలక్ష్మి , ఉపాధ్యక్షులు దొడ్ల రమణమ్మ, షకీల, ఆర్ .లక్ష్మి, షరీఫ్, కే.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరు ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో డి. రాజు జాతీయ పతాకం ఎగురవేసారు. జూనియర్ సివిల్ జడ్జి కోర్డువద్ద జరిగిన కార్యక్రమంలో జడ్జి కె. శ్రీహరి జాతీయపతా కం ఎగుర వేశారు. తహసీల్దార్ కార్యాల యం వద్ద తహసీల్దార్ సురేశ్ కుమార్, ఎంకె ఇంగ్లీషుమీడియం స్కూల్లో ఆర్టీవో సు బ్బారావు, ఫాతిమ జాతీయ పతాకం ఎగురవేసి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నగరపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలో ఎమ్మె ల్యే బోడె ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్మన్ సత్యనారాయణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయం వద్ద, ఆటోవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వీరమ్మ ఆలయ ప్రాంగణం వద్ద బోడె ప్రసాద్ జాతీయ పతాకం ఎగురవేశారు. 5వ వార్డు, రేష న్ డీలర్ల అసోసియేషన్, భవన నిర్మాణ కార్మికుల యూనియన్, ఆటోనగర్ యూనియన్ల ఆధ్వర్యంలో పలుచోట్ల జరిగిన స్వాతంత్రదినోత్స వేడుకలో మాజీ ఎమ్మెల్సీ వైవీ బీ రాజేంద్రప్రసాద్, మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు పాల్గొని పతాకావిష్కరణ చేశారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటిమిల్లి మండలం సెయింట్ జాన్స్ హై స్కూల్‌లె వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ ఆవరణలో సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి విద్యార్థిని విద్యార్థులు రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జాన్స్ స్కూల్ డైరెక్టర్ సాబుజాన్ ఝూన్సీ సాబు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు విద్యార్థిని విద్యార్థులు పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే కొమ్మారెడ్డి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కామారెడ్డి కిషోర్ స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు. విద్యార్థులు సుమారు 40 మంది స్వాతంత్ర సమరయోధుల వేషదారణలతో ఆకట్టుకున్నారు. పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ కెఎస్‌వి శోభ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కొడాలి సురేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను ఆగస్టు నెల ప్రారంభంలోని పంపిణీ కార్యక్రమాన్ని మండలంలో మొట్టమొదటిగా మొదలుపెట్టి త్వరగా పూర్తిచేసిన సచివాలయ, వీఆర్వోలు పదిమందికి జిల్లా కలెక్టర్ పురస్కార్ అవార్డులు జారీ చేయగా వాటిని గురువారం ఎంపీపీ అందజేశారు. అలాగే ఏఏఎన్ఎం హైస్కూల్, శ్రీ సాయి విద్యానికేతన్, అంగలూరు ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల వద్ద, స్థానిక సెంటర్లోని హై5 ఫౌండేషన్ ఆధ్వర్యంలో 250 మందికి అన్నదానం, టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం వద్ద, ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో నాగూర్ సెల్ పాయింట్ వద్ద, పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో, అంగన్వాడి కేంద్రాలలో జాతీయ జెండాను ఎగరవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి కష్ణవేణి, ఈవో పీఆర్ డి దిలీప్ కుమార్, ఎంఈఓ 1 జగన్మోహనరావు, ఎంఈఓ టు గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మోపిదేవి :** మోపిదేవిలో జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు 300 అడుగుల జాతీయ జెండాతో మోపిదేవి పురవీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ హైస్కూలులో జరిగిన సభలో అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడారు. జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జున రావు, ఇంచార్జి ఎంపీపీ నడకుదుటి జననికుమారి, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్దన్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** మండలంలోని వెంట్రప్రగడ సెక్రెటరీ హార్ట్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ఆవరణలలో జాతీయ జెండాను గ్రామ సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లోసెట్ లోకే, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వై .రంగారావు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అలాగే మండలంలోని వానపాముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 78వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా టిడిపి సీనియర్ నేత, ప్రముఖ వ్యాపారవేత్త, అట్లూరి రామ్ బ్రహ్మంను పాఠశాల కమిటీ, గ్రామ పెద్దలు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో సత్కరించారు.

పమిడిముక్కలలో...

బంటుమిల్లిలోని కొమ్మారెడ్డి స్కూల్‌లో...

అవనిగడ్డలో...

గుడ్లవల్లేరులో...

## అందరికీ స్వాతంత్ర్య ఫలాలు అందాలి : రఫీ

**ప్రజాశక్తి-తిరువూరు :** స్వాతంత్ర్య ఫలాలు దేశంలోని అందరికీ అందాలని ఎపి నాల్గోతరగతి ఉద్యోగుల సంఘం నాయకుడు ఎండి రఫీ పిలుపునిచ్చారు. తిరువూరు పట్టణంలోని నాల్గోతరగతి ఉద్యోగుల సంఘం భవనం వద్ద ఆంధ్రప్రదేశ్ నాల్గో తరగతి ఉద్యోగుల పరస్పర సహకార సంఘం హౌస్‌బిల్డింగ్ సొసైటీ ప్రయివేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో గురువారం ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ ప్రెసిడెంట్ కాపవరపు సాయిబాబా, డైరెక్టర్లు నండ్రు విలియం, డి.విశ్వేశ్వరరావు, నాగారపు నాగేశ్వరరావు, ఎం.బాయమ్మ, జి.రామచంద్రరావు పాల్గొన్నారు.

## భవిత్ స్పెషల్‌నీడ్ సెంటర్‌లో వేడుకలు

**ప్రజాశక్తి-భవానీపురం:** స్థానిక భవానీపురం ఆర్టీసీ వర్క్ షాప్‌రోడ్డులోని భవిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ నందు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు సంభవనాథ్ రాజేంద్ర సూరి జైన్ శ్వేతాంబర్ ట్రస్ట్ ప్రెసిడెంట్ సోలంకి రాజేంద్ర కుమార్ జైన్ (రాజు సోలంకి) జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ప్రిన్సిపాల్ జె.సునీత, పరిశపోగు రాజేష్, మరుపిళ్ల తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ ఎడ్యుకేషన్ స్కిల్ కార్యక్రమాలు

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** వరల్డ్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో భాగస్వామ్యం ఏర్పరచుకున్నట్లు సంస్థ సీఈవో బెంజిమన్ తెలిపారు. ఎన్ఎస్‌డిసి, డబ్ల్యుఇఎస్ విద్య, ఆర్థిక పురోగమనం సామాజిక చేరికల ద్వారా యువ తరానికి సాధికారత కల్పించాలనే లక్ష్యంతో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకొత్త భాగస్వామ్యం ద్వారా ప్రజలకు, సంస్థలకు మరింత మెరుగైన సేవలను అందించనున్నట్లు తెలిపారు. ఎన్ఎస్‌డిసిల అకడమిక్ క్రెడెన్షియల్ మొబిలిటీ యొక్క విశ్వసనీయత సామర్థ్యాన్ని పెంపొందించానికి వినూత్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

## మాజీ ఎంపిపి నారాయణరావు మృతి

**ప్రజాశక్తి-రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు తోటకూర నారాయణరావు (86) గురువారం ఉదయం మృతిచెందారు. ఉపాధ్యాయునిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న నారాయణరావు ఉపాధ్యాయ వృత్తి విరమణ అనంతరం అనూహ్యంగా రెడ్డిగూడెం మండల పరిషత్ అధ్యక్షుడుగానే రాజకీయ రంగ ప్రవేశం చేశారు. మండల పరిషత్ అధ్యక్షునిగా ఉన్నంత కాలం రాజకీయాలకు అతీతంగానే పని చేశారు. నారాయణ రావు మృతదేహాన్ని సిపిఎం నాయకులు యం.మాధవరెడ్డి, కుమ్మరి వీరాస్వామి నివాళులర్పించి సంతాపం తెలిపారు.

## రేషన్ లారీ స్వాధీనం

**ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం పోలీసులు సాధారణ తనిఖీల్లో భాగంగా రింగ్ సెంటర్ వద్ద రేషన్ బియ్యం లారీని గురువారం పట్టుకున్నారు. విజయవాడ నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న లారీలో వెళ్తున్న 30 టన్నుల బియ్యాన్ని ఇబ్రహీంపట్నం పోలీసులు రేషన్ బియ్యం ఉన్న లారీని ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్లో తనిఖీ చేసి రేషన్ బియ్యాన్ని ఇబ్రహీంపట్నం పోలీసుల పట్టుకొని సీజ్ చేశారు.



# బంగారు భవిష్యత్తును నిర్మిద్దాం

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

**ప్రజాశక్తి-విజయవాడ:** మనకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ప్రసాదించిన మహనీయుల త్యాగాల స్ఫూర్తిగా బంగారు భవిత నిర్మాణానికి, జిల్లా ప్రగతికి ఐక్యతతో సమష్టిగా కృషిచేద్దామంటూ జిల్లా కలెక్టర్ డా. జి.సజన పిలుపునిచ్చారు. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విజయవాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సజన.. జాయింట్ కలెక్టర్ డా. నిధిమీనా, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్వో వి.శ్రీనివాసరావు, డీసీపీ టి.హరికృష్ణ, విజయవాడ ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్ తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సజన స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలకు అనుగుణంగా వారం రోజులుగా జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో హర్ ఘర్ తిరంగా జెండా పండగను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని, జాతీయ పతాక ఔన్నత్యాన్ని, విలువలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మనకు స్వేచ్ఛను ప్రసాదించేందుకు ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు మరువలేనివని పేర్కొన్నారు. ఆ స్వేచ్ఛా ఫలాలను అనుభవించడంతో పాటు విధులు, బాధ్యతల విషయంలో నిబద్ధతతో వ్యవహరిస్తూ జిల్లా, రాష్ట్రం, దేశాభివృద్ధికి కలిసికట్టుగా కృషిచేద్దామని కలెక్టర్ సజన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**విధి నిర్వహణలో ఉత్తమ పనితీరుకు ప్రశంస**

విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బంది, సామాజిక సేవలో భాగస్వాములవుతున్న విశిష్ట వ్యక్తులకు కలెక్టర్ సజన ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎన్నికల సమయంలో విశేష సేవలందించిన ఆర్‌వోలు, ఏఆర్‌వోలు, జిల్లా అధికారులు, నోడల్ అధికారులు, కలెక్టరేట్, సీపీ కార్యాలయ అధికారులు, సిబ్బందితో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తదితర సంస్థల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. మొత్తం 467 మందికి ఈ పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో నందిగామ ఆర్‌డీవో ఎ.రవీంద్రరావు, తిరువూరు ఆర్‌డీవో కె.మాధవి, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వేడుకల సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి కలెక్టర్ పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్లుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. నిధిమీనా, డీఆర్వో వి.శ్రీనివాసరావు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిబి పార్ట్‌నర్స్ న్యూ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభం

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** నగరంలో పిబి పార్టనర్స్ న్యూ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి రాజేష్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోనిసంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలసీబజార్ ఇన్సూరెన్స్ బ్రోకర్ కింద ఉన్న బ్రాండ్, పీబీ పార్టనర్స్, దాని పీఓఎస్‌పి మోడల్ ద్వారా వివిధ సేవలను అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పట్టణాలు, చిన్న నగరాల్లో బీమా సౌలభ్యాన్ని విస్తరించేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు విస్తృతమైన ఏజెంట్ భాగస్వామి శిక్షణ, అత్యాధునిక సాంకేతికతపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఎక్స్‌పీరియన్స్ సెంటర్ల ద్వారా వివిధ ఇన్సూరెన్స్ సేవలు, వినియోగదారులకు కావాల్సిన అన్ని రకాలైన సేవలను అందించే విధంగా అలాగే తగిన సలహాలు, సూచనలు కూడా అందిస్తామని తెలిపారు.

## ఎయిడ్స్ నివారణపై అవగాహన

**ప్రజాశక్తి-తిరువూరు**

తిరువూరు మండలం మల్లేల గ్రామ సచివాలయంలో నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీ ణ ప్రాంతంలో హెచ్‌ఐవి ఎయిడ్స్ ప్రమాదాన్ని ప్రజల్లో తీసుకెళ్లేందుకు విస్తృతంగా కార్యక్రమాన్ని రూపొందించారు. చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ సహ కారంతో ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలని డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ డాక్టర్ పి లక్ష్మి నాయక్ తెలిపారు. ఈకార్యక్రమంలో జోనల్ సూపర్వైజర్ సుందరరావు, లింక్ వర్కర్లు సరిత, అనూష పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఏ సుజనా చౌదరి

# నేటి నుంచి ఉచిత మెగా వైద్యశిబిరం

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** సుజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 16 నుండి సెప్టెంబర్ 14 వరకు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) తెలిపారు. సుజన ఫౌండేషన్, షేర్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపును గురువారం కొత్తపేట కేబీఎన్ కళాశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజనా మాట్లాడుతూ ఈ హెల్త్ క్యాంపు ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో లభించే వైద్య పరీక్షలను అందుబాటులోకి తీసుకువచ్చి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్, థైరాయిడ్, టిబి, సంబంధిత వ్యాధులు డెంగ్యూ ఫీవర్, మొదలైన జబ్బులకు ఉచితంగా పరీక్షలను నిర్వహించి మందులను అందజేస్తామన్నారు. మొదటి విడత హెల్త్ క్యాంపును ఈ నెల 16 నుంచి 23 వ తేదీ వరకు భవానీపురం ఎన్డీయే కార్యాలయంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుల్ మీరా, మాజీ శాసనసభ్యులు వంగవీటి రాధాకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, పైలా సోమినాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి ఎమ్మెన్ బేగ్, జనసేన ఆంధ్రా జోన్ కన్వీనర్ బాడిత శంకర్, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ నారాయణరావు, కేబీఎన్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాస్, జివియన్ ప్రసాద్, షేర్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ పి యస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మధుమోహన్, హెల్త్ క్యాంప్ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ బొమ్మ కంటి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు పీలర్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాచారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.